TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 65 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.28.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## జీఎస్‌టి నష్ట పరిహారంపై కౌన్సిల్‌లో చర్చ జరగలేదు: తెలంగాణ, కేరళ




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తాజా రేట్ల కోతలతో రాష్ట్రాలకు కలిగే ఆదాయ నష్టాన్ని భర్తీ చేసే పరిహారంపై జిఎస్‌టి కౌన్సిల్ చర్చ కూడా చేపట్టలేదని తెలంగాణ, కేరళ ఆర్థిక మంత్రులు పేర్కొన్నారు. కేంద్రంపై రాష్ట్రాలు ఆధారపడటాన్ని జిఎస్‌టి గణనీయంగా పెంచిందని, అభివృద్ధి ఖర్చుల కోసం సొంతంగా నిధులు సేకరించే రాష్ట్రాల సామర్థ్యాన్ని దెబ్బతీసిందని అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'హిందూ మైండ్' కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క, కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్. బాలగోపాల్‌లు పాల్గన్నారు. ప్రస్తుత కేంద్ర-రాష్ట్ర ఆర్థిక విధానాలతో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు 14శాతం పన్ను వస్తుందని హామీ ఇచ్చిందని, జిఎస్‌టికి ముందు ఇది సుమారు 14శాతం-18శాతం ఉండేదని భట్టి విక్రమార్క అన్నారు. కానీ గడువు ముగిసే సమయానికి, 18శాతం కాదు కాదా .. ఈ ఐదేళ్లలో పన్ను ఆదాయంలో 14శాతం వృద్ధి కూడా రాలేదని అన్నారు. వృద్ధి సుమారు 7-8శాతం ఉంటుందని అన్నారు. ఖర్చులో అధికభాగం రాష్ట్రాలు భరిస్తుండగా, కేంద్రానికి అధిక ఆదాయం వెళుతోందని అన్నారు.

సెస్ వినియోగం

పదిహేనవ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం.. మొత్తం ప్రభుత్వ మొత్తం వ్యయంలో సుమారు 64శాతం రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తున్నాయని బాలగోపాల్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ మొత్తం ఆదాయంలో సుమారు 63-64శాతం కేంద్రానికి వస్తోందని వారు చెబుతున్నారు. ఖర్చులో మూడింట రెండు వంతులు రాష్ట్రాలు భరిస్తాయి. కానీ ఆదాయంలో మూడింట రెండు వంతులు కేంద్రానికి వెళ్తాయని అన్నారు. కేంద్రం సెస్‌లను వినియోగించడంతో ఈ నిర్మాణం మొత్తం అసమతుల్యమైందని ఇరువురు ఆర్థికమంత్రులు పేర్కొన్నారు. పదిహేనవ ఆర్థిక సంఘం కేంద్రం తన ఆదాయంలో 41శాతం రాష్ట్రాలతో పంచుకోవాలని సిఫారసు చేసినప్పటికీ, దాని ఆదాయంలో సుమారు 20శాతం పంచుకోవాల్సిన అవసరం లేదని సెస్సుల ద్వారా వారు చెప్పారని అన్నారు. ఫలితంగా కేంద్ర పన్నుల్లో సుమారు 30-32 శాతం వాస్తవానికి రాష్ట్రాలతో పంచుకుంటున్నాయని అన్నారు.

కేంద్రం ప్రతిపాదించిన తాజా రేటు కోతల కారణంగా ఆదాయాలపై గణనీయమైన ప్రభావం పడుతుందని అంచనా వేస్తూ.. కేరళ, తెలంగాణ సహా 8రాష్ట్రాలు ఈ నెల ప్రారంభంలో జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశానికి ముందు ఢిల్లీలో సమావేశమై, పరిహారం కోసం కౌన్సిల్‌ను అడగాలని నిర్ణయించాయి.

వాస్తవానికి అజెండాలో పరిహారం ప్రశ్న కూడా ఉందని బాలగోపాల్ అన్నారు. కానీ ఆ అజెండాపై చర్చ జరపలేదని అన్నారు. మేము మా ప్రసంగాలు చేశాము. మా నోట్ ఇచ్చాము. కానీ వారు పరిహారంపై చర్చ చేపట్టలేదని అన్నారు. ఈ అంశాలన్నీ కేంద్రంపై రాష్ట్రాలు ఆధారపడటాన్ని పెంచాయని భట్టి పేర్కొన్నారు. మొత్తం వసూళ్లు కేంద్రానికి వస్తున్నాయని, కేంద్రం నుండి అవి రాష్ట్రాలకు మళ్లుతున్నాయని అన్నారు. దీంతో జిఎస్‌టి వ్యవస్థను పరిశీలించాలన్న పునరాలోచన అవసరమని స్పష్టం చేశారు.

సాధారణంగా ఏదైనా హేతుబద్ధీకరణ ప్రణాళికలపై వివరణాత్మక నివేదికలను స్వీకరించే జిఎస్‌టి రేటు హేతుబద్ధీకరణ కమిటీ తాజా నిర్ణయాలకు ముందు ఒక్కటి కూడా స్వీకరించలేదని బాలగోపాల్ అన్నారు. తాను గత 3-4 సంవత్సరాలుగా జిఎస్‌టి రేటు హేతుబద్ధీకరణ కమిటీలో ఉన్నానని, సమావేశం సమయంలో వివరణాత్మక అధ్యయన నివేదికలు వచ్చేవని, కానీ ఈ సారి ఎటువంటి నివేదికల రాలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచన మాత్రమే అయినందున వివరణాత్మక విశ్లేషణలు రాలేదని అన్నారు. నష్టం ఎంత అనేది స్పష్టంగా తెలియలేదని బాలగోపాల్ అన్నారు. కేరళకు సంబంధించి రూ. 8,000-10,000 కోట్ల ఆదాయ న ష్టం జరుగుతోందని తాము లెక్కించామని అన్నారు. ప్రతి రాష్ట్రాలకు వాటి సొంత లెక్కలు ఉంటాయని, అఖిల భారత్ అనే అంశం అక్కడ లేదని అన్నారు.

## జెడ్పీ రిజర్వేషన్లు ఖరారు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జెడ్పీ చైర్మెన్, చైర్‌పర్సన్ల రిజర్వేషన్లకు సంబంధించిన గెజిట్‌ను రాష్ట్ర సర్కారు విడుదల చేసింది. ఎస్టీలకు 4, ఎస్సీలకు 6, బీసీలకు 13, జనరల్ కేటగిరికి 8 జెడ్పీ పీఠాలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నది. 15 జిల్లాలను మహిళలకు కేటాయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం, వరంగల్ (ఎస్టీ), ములుగు, నల్లగొండ(ఎస్టీ మహిళ)కు కేటాయించబడ్డాయి. ఎస్సీ మహిళలకు రంగారెడ్డి, హన్మకొండ, జనగామ, ఎస్సీజనరల్ కేటగిరిలో జోగులాంబ గద్వాల, రాజన్నసిరిసిల్ల, సంగారెడ్డి జెడ్పీ పీఠాలను ఖరారు చేశారు. బీసీ జనరల్ కేటగిరీలో జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, కొమ్రంభీం అసిఫాబాద్, నిర్మల్, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్ జిల్లాలున్నాయి. బీసీ మహిళల కోటాలో మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్‌కర్నూల్, నిజామాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి జిల్లాలున్నాయి. జనరల్ మహిళ కేటగిరీలో ఆదిలాబాద్, జగిత్యాల, నారాయణపేట, పెద్దపల్లి, జనరల్ కోటాలో భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్ జిల్లాలున్నాయి. ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీల రిజర్వేషన్ల వివరాలను జిల్లాల వారీగా విడుదల చేశారు.

## ఆరుగురు ఐఏఎస్‌లకూ..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనలో భాగంగానే ఈ బదిలీలు చేశామని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న సయ్యద్ అలీ ముర్తుజాకు జీఏడీ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శిగా ఉన్న ఎం రఘునందన్ రావు వాణిజ్య పన్నుల కమిషనర్‌గా బదిలీ అయ్యారు. రవాణా శాఖ కమిషనర్‌గా ఉన్న కే సురేంద్ర మోహన్‌ను వ్యవసాయ శాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా ఎం హరిత, అక్కడ పని చేస్తున్న సందీప్ కుమార్ ఝాను టీఆర్అండ్‌బీ ప్రత్యేక కార్యదర్శిగా, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా కే హరితను ప్రభుత్వం నియమించింది.

## రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యం తోనే మూసీకి వరదలు




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1,50 కోట్ల దోపిడీ కోసమే హైదరాబాద్ ప్రజలను మూసీ వరదలో ముంచారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు ఆరోపించారు. శనివారం కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు వరద ముప్పును తగ్గించేందుకు వందేళ్ల కిందట నిజాం ప్రభుత్వం నిర్మించిన ఉస్మాన్ సాగర్, గండిపేట చెరువులను వాతావరణ శాఖ హెచ్చరికలు రాగానే ఖాళీ చేసి మూసీ వరద నీటిని నిల్వ చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. కానీ మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పేరుతో దోపిడీకి పాల్పడేందుకు ఆ ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేయాలన్న దురుద్దేశంతో రేవంత్ రెడ్డి ఆ చెరువులను ఖాళీ చేయించలేదని ఆరోపించారు. అందుకే చరిత్రలో తొలిసారిగా ఇమ్లిబన్ బస్టాండ్‌ను వరద ముంచెత్తిందని తెలిపారు. కొడంగల్‌లో వస్తున్న వ్యతిరేకతను గుర్తించిన రేవంత్ రెడ్డి, రాబోయే ఎన్నికల్లో వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయమన్నారు. కేసీఆర్ కట్టించిన భవనాలు, ఫ్లై ఓవర్లు, బ్రిడ్జిలకు రిబ్బన్ కట్ చేయడానికి రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డిలు జేబులో కత్తెరలు పెట్టుకొని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అల్లుడి ఫ్యాక్టరీ కోసం భూములు గుంజుకుని రైతుల పొట్టగొడుతుంటే చూస్తూ ఊరుకోబోమని, "కొడంగల్ ఏమైనా రేవంత్ జాగీరా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## మూసీకి భారీగా పోటెత్తిన వరద నీరు



కేతెపల్లి :అమృత్ తెలంగాణ: ఎగువ ప్రాంతాల్లో ఉన్న హైదరాబాద్‌లోని ఉస్మాన్‌సాగర్, హుస్సేన్ సాగర్ రిజర్వాయర్ల నుంచి పెద్దఎత్తున వరద వస్తుండటంతో మూసీ ప్రాజెక్టు తొమ్మిది గేట్లను ఎత్తారు. శనివారం నల్లగొండ జిల్లా కేతెపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టుకు 2, 3, 4, 5, 6, 7, 8, 10, 12 నెంబర్ల క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు 44922.31 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా, ప్రస్తుతం 643.10 అడుగుల వద్ద స్థిరంగా ఉంది. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.46 పీఎంసీలు కాగా ప్రస్తుతం 3.96 టీఎంసీల నీరు నిలువ ఉంది. పరిస్థితిని ఎప్పటికప్పుడూ సమీక్షిస్తున్నామని డ్యామ్ ఇంజినీర్లు డీఈ చంద్రశేఖర్, ఏఈ మమత, ఉదరు కుమార్, మధు చెప్పారు. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## తెలంగాణ పర్యాటకం పెట్టుబడులకు స్వర్గధామం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: "హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ. న్యూయార్క్, టోక్యో నగరాలను తలదన్నే చారిత్రక, వారసత్వ సంపదకు పుట్టినిల్లు" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన టూరిజం కాన్‌క్లేవ్‌కు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. "రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పదేండ్లలో టూరిజానికి పాలసీ లేదు. దేశంతో పాటు ప్రపంచంలోని అనేక దేశాల విధానాలను అధ్యయనం చేసి తెలంగాణ టూరిజం పాలసీని తీసుకొచ్చాం. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేవారితో పాటు టూరిస్టులకు ఈ పాలసీ రక్షణ కవచంలా ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ పర్యాటక రంగం పెట్టుబడులకు స్వర్గధామంగా నిలవనుంది. ప్రపంచంలోని పారిశ్రామిక వేత్తలు విరివిగా పెట్టుబడులు పెట్టి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోండి" అని సీఎం పిలుపు నిచ్చారు. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ, ఈఫిల్ టవర్ లాంటి ప్రఖ్యాత చారిత్రక సంపదలను తలదన్నే చార్మినార్, గోల్కొండ, రామప్ప టెంపుల్, వేయి స్తంభాల గుడిలాంటి ఎన్నో నిర్మాణాలు తెలంగాణ సొంతమని సీఎం కొనియాడారు.

ప్రపంచం మెచ్చే చారిత్రక వారసత్వ సంపదను నిజాం రాష్ట్రానికి అందించారనీ, దాన్ని కాపాడుతూనే కొత్త ప్రాంతాల్లో పర్యాటకాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాలే కాదు టూరిజం కూడా పెద్ద పరిశ్రమ అని సీఎం అన్నారు. ఇండియా, పాకిస్తాన్ యుద్ధ సమయంలో(ఆపరేషన్ సింధూర్) కూడా తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించామని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో తెలంగాణ సర్కార్ అనుసరిస్తున్న విధానాలు భేష్ అని కేంద్రం కితాబునిచ్చిందని గుర్తు చేశారు. "1994 నుంచి 2004 వరకు చంద్రబాబు నాయుడు, 2004 నుంచి 2014 వరకు వైఎస్ తదితర కాంగ్రెస్ సీఎంలు, 2014 నుంచి 2023 కే.చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రులుగా పని చేశారు. ప్రభుత్వాలు మారినా రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విధానాలు మారవు. ఈ విషయంలో పెట్టుబడిదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు" అని సీఎం రేవంత్‌రెడ్డి వారికి భరోసా ఇచ్చారు.

పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ : జూపల్లి

తెలంగాణ టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి రాష్ట్ర ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరుస్తోందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ పర్యాటక రంగంలో కొత్త యుగం ప్రారంభమైందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పర్యాటక విధానం (2025-30)లో పేర్కొన్న రూ. 15,000 కోట్ల



పెట్టుబడి లక్ష్యాన్ని మొదటి సంవత్సరంలోనే సాధించామన్నారు. ఇది పెట్టుబడిదారులు తెలంగాణపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణను ఆర్థిక శక్తిగా, ఉద్యోగావకాశాలను సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జూపల్లి అన్నారు. కేరళ, దక్షిణ కొరియాలను ప్రస్తావిస్తూ.. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన వెన్నుదన్నుగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

30 ప్రాజెక్టులు..రూ. 15,279 కోట్ల పెట్టుబడులు

టూరిజం కాంక్లేవ్‌లో తెలంగాణకు రూ. 15,279 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. వీటితో 19,520 మందికి ప్రత్యక్షంగా, 30 వేల మందికి పరోక్షంగా.. మొత్తం 50,000 మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ఇందులో 14 పీపీపీ ప్రాజెక్టులు (7,081 కోట్లు), 16 ప్రయివేట్ రంగ ప్రాజెక్టులు ( రూ. 8,198 కోట్లు) ఉన్నాయి. అనంతగిరిలో లగ్జరీ వెల్నెస్ రిట్రీట్, వికారాబాద్‌లో తాజ్ సఫారీ, విన్యార్డ్ రిసార్ట్, మూడు అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు ఉన్నాయి. మొదటిసారిగా ప్రపంచ ప్రఖ్యాత ఇంటర్‌కాంటినెంటల్, సెయింట్ రీజిస్, ఒబెరాయ్ హౌటల్స్ హైదరాబాద్‌కి రానున్నాయి. ఫిల్మ్ ఇన్ తెలంగాణ, మెడికల్ వాల్యూ టూరిజం (ఎంవీటీ) పోర్టల్‌ను ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రారంభించింది.

పర్యాటక రంగాన్ని నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్: భట్టి

తెలంగాణను పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పర్యాటక రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. తాము అధికారం చేపట్టిన రెండేండ్లలోనే రాష్ట్రంలో టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక చర్యలు చేపట్టినట్టు వివరించారు. "రెండు జీవనదుల మధ్యనున్న దక్కన్ పీఠభూమి అయిన తెలంగాణ.. పర్యాటక రంగానికి స్వర్గసీమ అని అభిప్రాయపడ్డారు. శాంతి భద్రతలు, మేధో సంపత్తి, పారిశ్రామిక, సినిమా రంగాలకు నెలవని కొనియాడారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు పర్యాటకరంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణను ఎంచుకోవడం హర్షణీయమని అన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి  ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని  జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను శనివారం హైదరాబాద్ లోని మల్లెపల్లి ఏ.టీ.సీ సెంటర్ నుండి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా లాంచనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగానే  జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టీ.ఐ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన  ఏ.టీ.సీ కేంద్రాలను కలెక్టర్  గ్రంథాలయ చైర్మెన్ మల్లెపూల నర్సయ్య, గోవర్ధన్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఏ.టీ.సీ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించేందుకు వీలుగా నెలకొల్పిన ఆధునిక యంత్రాలను పరిశీలించి మాట్లాడుతూ, ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సరికొత్త సాంకేతికత అంశాలతో యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ.టీ.సీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అదే సమయంలో పారిశ్రామిక అవసరాలకు నైపుణ్యం కలిగిన అభ్యర్థులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏ.టీ.సీ సెంటర్ కు రూ. 4.70 కోట్ల నిధులను ఖర్చు చేశారని వివరించారు. మొదటి ఏడాది ఆరు కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతోందని, క్రమక్రమంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మరిన్ని ఆధునిక కోర్సులలో శిక్షణ అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. టాటా కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఏ.టీ.సీ కేంద్రాలలో శిక్షణ ఇప్పిస్తోందని, దీని వల్ల విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్లేస్ మెంట్  ఉంటుందని, ఈ అవకాశాన్ని యువతీ, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.  ఈ కార్యక్రమంలో  ఉపాధి కల్పన అధికారి మిల్కా ,ITI ప్రిన్సిపల్ p. శ్రీనివాస్, ముత్యం రెడ్డి, ఏ.టీ.సీ కేంద్రాల ప్రిన్సిపాల్సుఇన్ స్ట్రక్టర్లు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు , తదితరులు పాల్గొన్నారు.



మహిళ, శిశు, వికలాంగులు / వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆద్వర్యం లో  పోషణ మాహ్" కార్యక్రమాల లో భాగంగా జిల్లా కేంద్రం లోని  బస్ స్టాండ్ లో  బ్రెస్ట్ ఫీడింగ్ కియోస్క్ ను శనివారం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు : కలెక్టరేట్ లో లక్కీ డ్రా



లక్కీ డ్రా చిట్టి చూపిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



హాజరైన రాజకీయ ప్రతినిధులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి  నిర్మల్ జిల్లాలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎం.పి.పి., ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాలకు ఎస్.సి., ఎస్.టి., బి.సి., మహిళా, జనరల్ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియ జరిపామని తెలిపారు. జిల్లాలోని 18 జెడ్పీటీసీ, ఎం.పి.పి. స్థానాల రిజర్వేషన్లను 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి., ఎస్.టి. వాటాలను నిర్ణయించగా, బి.సి. రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం కేటాయించామన్నారు. మొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ మధ్యన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా కొనసాగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిప్యూటీ సీఈవో శంకర్ తదితరులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరై రిజర్వేషన్ల ఖరారును పరిశీలించారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహణ.

## మహనీయునికి పూలతో నివాళులర్పించిన అదనపు ఎస్పీ బి సురేందర్ రావు
## మహనీయుని చేసిన సేవలను కొనియాడిన అదనపు ఎస్పి.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి తెలంగాణ మలిదశ తొలిదశ ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించిన ఉమ్మడి ఆదిలాబాద్ కు చెందిన దివంగత నేత మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు పాల్గొని మహనీయుని చిత్రపటానికి పూలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు దేశ స్వాతంత్ర ఉద్యమంలోనూ పాల్గొని అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని దశల ఉద్యమాలలోను స్ఫూర్తిగా నిలిచారని అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి, డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపర్డెంట్లు సులోచన, సంజీవ్ కుమార్, సీసీ కొండరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శనివారం కలెక్టరేట్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు  పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేతల పార్టీ

## మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ



పాలాభిషేకం చేస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి  వెలువడిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో విడుదలను ఆహ్వానిస్తూ భారతదేశంలోని ఏ రాష్ట్రం ఇప్పటివరకు తీసుకొని సాహసోపేతమైన నిర్ణయాన్ని మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి  సారథ్యంలో సహచర మంత్రివర్గ వారి సమన్వయంతో విడుదల చేయబడిన 42 శాతం రిజర్వేషన్ల జీవోను అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు అంబరాన్ని అంటే విధంగా తలపించింది ఈ సందర్భంగా ముఖ్యమంత్రి  యనమల రేవంత్ రెడ్డి  చిత్రపటానికి క్షీరాభిషేకం( పాలతో అభిషేకము ) చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ టీ పీ సి సి ప్రధాన కార్యదర్శి గంద్ర సుజాత, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి  ఓబీసీ జిల్లా చైర్మెన్ అంబకంటి అశోక్ కుమార్ తో పాటు పలు బీసీ నాయకుల తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు,మాజీ పట్టణ అధ్యక్షుడు వసీం, మాజీ ఎంపీటీసీ లు సంజయ్ ధూబే,వెంకట,అశోక్ గౌడ్ రాజేశ్వర్,కవిత,గంగమ్మ,ప్రేమల, అభిమానులు పాల్గొనడం జరిగింది

# కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనిది కొనియాడిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, నిబద్దత కలిగిన రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమరయోధులు  కొండా లక్ష్మణ్ బాపూజీ  సేవలు మరువలేనివని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.   కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు సమీపంలో గల అయన విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి  మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న వ్యక్తుల్లో ప్రథముడు బాపూజీ అని కొనియాడారు. క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు.  స్వరాష్ట్రం కోసం పదవులు,ఆస్తులతో పాటు సర్వస్వం త్యాగం చేసిన తెలంగాణ బాపూజీ గా కొండా లక్ష్మణ్  ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు  ధర్మపురి చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు అట్ల గోవర్ధన్ రెడ్డి, నాగ రాజు, కుర్ర నరేష్ ఉదయ్ కిరణ్, రహీం ఖాన్, రెండ్ల రాజన్న, దాతు, అలీమ్,అఫ్సర్,  సమీఉల్లాఖాన్, రహీం ఖాన్,వాసిమ్, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు..




కొండ బాపూజీకి పూలమాల వేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

# జైనథ్ మండలంలో బీఆర్ఎస్ బీజేపీలకు షాక్ బెల్గాంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

## బీఆర్ఎస్ కు చెందిన మాజీ ఉప సర్పంచ్ ,బీజేపీ కి చెందిన వార్డ్ మెంబర్ కాంగ్రెస్ గూటికి కండవాలు కప్పి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్  రోజురోజుకి నియోజక వర్గంలో పార్టీ బలోపేతమవుతుందని  ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి గారు అన్నారు. శనివారం జైనథ్ మండలం బెల్గాం లో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు కంది శ్రీనివాస రెడ్డి గారికి డప్పు చప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు.గ్రామంలోని ఆలయాలలో  ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు.పార్టీ నాయకులు బద్దం సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో...మాజీ ఉప సర్పంచ్ బీఆర్ఎస్ నాయకులు బద్దం రవీందర్ రెడ్డి,  వార్డ్ మెంబర్ బీజేపీ కి చెందిన మేస్త్రం పొచ్చిరాం తో పాటు రెండు పార్టీ ల నుండి దాదాపు డెబ్బది మంది గ్రామస్తులు కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ముందు పార్టీ లో చేరడం శుభ పరిణామమని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.అందరం కలిసికట్టుగా శ్రమించి పార్టీ విజయం కోసం కృషి చేద్దామన్నారు. పార్టీ లో చేరిన వారందరిని తాను కంటికి రెప్పలా కాపాడుకుంటాన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంటే ఎమ్మెల్యే పాయల శంకర్ అవి బీజేపీ ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.సన్న బియ్యం, మహిళల కు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్ ,రైతులకు రుణమాఫీ,రైతు భరోసా, పేదలకు కొత్త రేషన్ కార్డు లు ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.వచ్చే ఎన్ని కలలో మీ అందరి ఆశీర్వాదం కావాలని కోరారు.

## నూతనంగా నియామకమైన డీజీపీ శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్



నూతనంగా నియామకమైన డీజీపీ శివధర్ రెడ్డి IPS వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్

## పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి.

ఇరువురు అధికారులకు ఏఎస్ఐలుగా పదోన్నతి.
భుజాలపై స్టార్ చిహ్నాన్ని అలంకరించి అభినందనలు
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
పదోన్నతి పొందిన ఇరువురు అధికారులు.
1. బి రవీందర్ రెడ్డి, ఇచ్చోడ పోలీస్ స్టేషన్.
2. జె భూమన్న, బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో పదోన్నతుల పర్వం మొదలవగా ఈరోజు ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐలుగా పదోన్నతి లభించిందని పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతావని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. మొదటగా పదోన్నతి పొందిన ఏఎస్ఐలు బి రవీందర్ రెడ్డి మరియు జె భూమన్న లు, జిల్లా ఎస్పీ గారికి పూల మొక్క అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి జిల్లా ఎస్పీ వారికి అభినందనలు తెలియజేసి వారి భుజాలపై పదోన్నతి చిహ్నాం స్టార్ ను అలంకరించడం జరిగింది. ఇరువురు అధికారులు ఆదిలాబాద్ జిల్లా కు కేటాయించడం జరిగిందని తదుపరి పోస్టింగులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పదోన్నతి పొందిన బి రవీందర్ ఇదివరకే ఇచ్చోడా పోలీస్ స్టేషన్లో కోర్టు డ్యూటీ విధులు నిర్వర్తిస్తుండగా, జే భూమన్న బజార్హత్నర్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తించడం జరుగుతుంది, వారికి ఇప్పుడు నూతన పోస్టింగ్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామ్ సేన అమ్మవారి మండపంలో కుంకుమ పూజ.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: పట్టణంలోని టీచర్స్ కాలనీ రామ్ సేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ దేవి మండపంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, అమ్మవారికి గాజుల అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. మాతలు భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్ సేన, సిద్ధి వినాయక కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కు అక్రిడేషన్ కార్డు. హెల్త్ కార్డు లు వెంటనే ఇవ్వాలి. బిజెపి సీనియర్ నాయకులు చిట్నేని రఘు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: కోరుట్ల నియోజకవర్గం ప్రజలందరికీ దసరా. బతుకమ్మ,దీపావళి శుభాకాంక్షలు. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు - హెల్త్ కార్డుల వెంటనే ప్రభుత్వం జారీ చేయాలని తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న జర్నలిస్టు అక్రిడేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది. ఎలక్షన్ ముందు జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కాంగ్రెస్ జర్నలిస్ట్ లకు ఎన్నో హామీలు ఇచ్చింది కనీసం ఒక్క హామీ కూడనెరవేర్చలేదుజర్నలిస్టులకు వెంటనే కొత్త అక్కడేషన్ కార్డు ఇవ్వాలి జర్నలిస్టుల హెల్త్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలతో ఉన్నవి. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే ఒకే ఒక్క అవకాశం అక్రిడేషన్ మాత్రమే అది కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం జర్నలిస్టుల కుటుంబాలకు అందరికీ బస్సు పాస్ లు స్టేట్ పాస్ ఇవ్వాలి వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి హెల్త్ కార్డులో ఉన్న సమస్యలు అన్నీ తీర్చాలి. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకేటి విజయ్,కుడుకల రఘు, బీజేవైఎం నాయకులు గోపనవేని రమేష్ యాదవ్, చెక్కల శ్రీకాంత్, కోసగంటి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హి సేవ సురక్ష శివార్ లో బాగంగా ఆప్రాన్లు హ్యాండ్ గ్లౌజులు పంపిణీ.






అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సఫాయిమిత్ర సురక్ష శివార్ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పారిశుద్ధ్య సిబ్బందికి వన మహోత్సవ సిబ్బందికి ఆప్రాన్లు హ్యాండ్ గ్లౌజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ సిబ్బందికి డ్రెస్ కోడ్ లో భాగంగా ఆప్రాన్లు చెత్త ఎత్తేటప్పుడు పారిశుద్ధ్య సిబ్బందికి ఇబ్బంది కలగకుండా హ్యాండ్ గ్లౌజులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య కుండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.






అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: ఆచార్య లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. శనివారం మెట్ పల్లి పట్టణంలలో గల ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1952లోతొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై సుమారు 5 సార్లు శాసనసభ్యులుగా మంత్రిగా ఉండి తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఢిల్లీలో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారన్నారు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సిద్ధాంతాల కొరకు మనమందరం కృషి చేయాలి అన్నారు ఆ మహనీయుని జయంతి అధికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొనిముందుకు సాగాలన్నారు కొండా లక్ష్మణ్ బాపూజీ ఏ పట్టుదలతో పోరాడారో ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు రికవరీ లోను ఏజెంట్లు అరెస్టు రిమాండ్ తరలింపు.

రికవరీ చేసిన ప్రజల డబ్బును స్వలాభం కు వాడుకున్న ఆర్డీసిసి ఏజెంట్లు.
రూరల్ డెవలప్మెంట్ క్రెడిట్ కార్పొరేషన్ ఏజెంట్ల నిర్వాకం.
12.5 లక్షలు స్వాహ.
మేనేజర్ ఫిర్యాదుతో ఇరువురిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్.




అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి

నిందితుల వివరాలు

1. రాగం రమేష్ s/o నారయణ, (43) వృత్తి ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్, నివాసం: హాసనాపూర్ గ్రామము తంసి మండల్, అదిలాబాద్

2. కొండూరి రాకేంథర్ s/o లింగన్న, వయస్సు: 43 సం.,లు, కులం: చాకలి, వృత్తి: నివాసం: హాసనాపూర్ గ్రామము తంసి మండల్, అదిలాబాద్

ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, భుక్తాపూర్ గ్రామానికి చెందిన బేలే రమేష్ (52 ఏళ్లు), ఆర్డీసీసీ మేనేజర్, 26.09.2025 ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్కి వచ్చి రాతపూర్వక ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి:

ప్రభుత్వ అనుమతితో 2017లో ప్రారంభమైన ఆర్డీసీసీ సొసైటీలో 2021-22 సంవత్సరంలో రైతులకు 600కుపైగా పంట రుణాలు మంజూరు చేశారు. సొసైటీకి నాలుగు ఫీల్డ్ డెవలప్మెంట్ అధికారులను నియమించగా, వారిలో రఘం రమేష్ మరియు కొండూరి రాకేందర్ వరుసగా బీంపూర్, తలమడుగు, తమ్సి, గడిగూడ మరియు ఆదిలాబాద్, ఇందర్వెల్లి, గుడిహత్నూర్, జైనూర్, నార్నూర్, ఎచ్చోడ, బజార్హత్నూర్, సిరికొండ, ఉత్నూర్ మండలాల్లో బాధ్యతలు నిర్వర్తించారు.

ఇదిలా ఉండగా,

రఘం రమేష్ 2022 నవంబర్ నుండి 2023 మార్చి మధ్య 60మంది రైతుల వద్ద నుండి వసూలు చేసిన లిరూ. 4,00,000/-లిను సొసైటీకి చెల్లించకుండా తన అవసరాలకు వినియోగించాడు.

కొండూరి రాకేందర్ రైతుల వద్ద నుండి రూ. 4,00,000/- వసూలు చేసి, అదనంగా సొసైటీ నుండి రూ. 4,50,000/- చేతి రుణం తీసుకుని మొత్తం లిరూ. 8,50,000/-ను అక్రమంగా వినియోగించాడు.

తరువాత సొసైటీ అధికారులు రైతులను కలిసినప్పుడు వారు తమ రుణాలను అభివృద్ధి అధికారులకే చెల్లించామని చెప్పారు. ఈ విషయంపై విచారణ జరిపినప్పుడు రఘం రమేష్ మరియు కొండూరి రాకేందర్ రాతపూర్వకంగానే డబ్బు వాడుకున్నామని అంగీకరించారు. అయినప్పటికీ సొసైటీకి తిరిగి చెల్లించకుండా తప్పించుకుంటూ వస్తున్నారు. ఈ మేరకు ఫిర్యాదుదారుడు బేలే రమేష్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, సొసైటీకి మోసం చేసిన ఇద్దరు అభివృద్ధి అధికారులపై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి వారిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## మెట్పల్లిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.





అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాంతం కష్టపడి పోరాడిన మహనీయుడు బాపూజీ అని, అందుకే ఆయనను తెలంగాణ తండ్రి అని గౌరవంగా పిలుస్తారని తెలిపారు. ప్రజల కోసం పదవులు,పదవీ ప్రలోభాలను త్యజించితన సంపూర్ణ జీవితం సమాజ సేవకే అంకితం చేశారని గుర్తు చేశారు. ఆయన 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమానికి పునాది వేసి,ఆ తరువాతి తరాలకు స్ఫూర్తి నిచ్చిన మహెూన్నత నాయకుడని పేదల కోసం,రైతుల కోసం, వెనుకబడిన వర్గాల కోసం ఎల్లప్పుడూ పోరాడిన ఆచార్య బాపూజీ జీవితమే త్యాగానికి ప్రతీక అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. యువత బాపూజీ ఆలోచనలు,పోరాట స్ఫూర్తి, ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తేనే తెలంగాణ నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు,ఆయన సేవలు,త్యాగాలు తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు





అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 3 లక్షల 25వేల గల చెక్కులను శనివారం వారి నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ల ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్,%యూజజ% సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,కల్లెడ గంగాధర్,సమీర్ సర్కార్,నల్లపు పోతూరాజు, శ్రీకాంత్,సీఎం సహాయనిధి లబ్ధిదారులు ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో గుప్పుమంటున్న గుడుంబా

### డివిజన్ లో గుట్టుగా గుడుంబా తయారీ...తాండా ల నుంచి పట్టణాల దాక జోరుగా విక్రయాలు
### రూ. లక్షలు సంపాదిస్తున్న అక్రమార్కులు ....మామూళ్ల మత్తులో సిబ్బంది
### గుడుంబా మూలలపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ






అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: మెట్ పల్లి డివిజన్ లోని పల్లెలు, మారుమూల తండాల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దంగా ఉన్న గుడుంబా తయారీ మళ్లీ పుంజుకుంటోంది. గుడుంబా తయారీదారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను ల్నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టి పెట్టకుండా అడపాదడప దాడులు చేస్తూ మామూళ్ల మత్తులో జోగుతూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు రాష్ట్ర ప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలు పథకాలను అమలు చేసింది. అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెలో, తండాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం పల్లెలు, తండాలకే పరిమితం కాకుండా ఇప్పుడు పట్టణాలకు సైతం పాకింది.

జోరుగా నాటుసారా తయారీ

డివిజన్ లో నాటుసారా తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉ ఒడడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరలో లభించే గుడుంబా వైపు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లోనూ సారాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో సారా విచ్చలవిడిగా తయారవుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి, మల్లాపూర్ మండలాల్లోని మారుమూల గ్రామాల్లో, అటవీ ప్రాంతాల్లో గుడుంబా తయారీ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ద్విచక్ర వాహనాలపై ఇతర గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్దఎత్తున తయారు చేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగేది. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం తయారీకి అడ్డుకట్ట వేయడానికి బెల్లం తయారీని నిషేధించింది. దీంతో సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించారు. అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో తిరిగి సారాయి గుప్పు మంటోంది. కొందరు తమ కోసం ఇప్పపువ్వుతో మేలి రకం సారా తయారు చేసుకుని తాగుతుండగా మరికొందరు ఇప్పపువ్వుతో పాటు బెల్లం, కుళ్లిన అరటిపండ్లు, ఇతర మత్తు పదార్థాలతో గుడుంబా తయారు చేసి దందా సాగిస్తున్నారు.

మందుబాబులు నాటుసారా వైపు

మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం సారాకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచించాల్సి వస్తోంది. క్వాటర్ మద్యం కొనాలన్నా రూ.100కు పైగానే ఖర్చవుతుంది. ఇలాంటి సమయంలో తక్కువ ధరలో దొరుకుతున్న గుడుంబా తాగేందుకు మందుబాబులు నాటుసారా వైపు చూస్తున్నారు. మెట్ పల్లి పట్టణంలో పేదలు, కూలీలు నివసించే పలు కాలనీల్లో గుడుంబా, సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అలాగే ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి, మల్లాపూర్ మండలాల్లోని తిమ్మాపూర్ తాండా, ఎర్రపుర్ తాండా, వేములకుర్తి,ఏ ఎస్ ఆర్ తాండా,వెంపల్లి వెంకట్రావ్ పెట్ తాండా లో గుడుంబా అమ్మకాలు గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్నట్లు తెలుస్తోంది. రోజువారి కూలీ పనులు చేసుకుని బతికేవారు చాలా మంది సారా, గుడుంబా తాగుతున్నట్లు సమాచారం.

గుడుంబాపై నిఘా కరువు

డివిజన్ లో నిషేధిత గుడుంబాపై ఎక్సైజ్శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టిసారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు తండాలపై దాడులు నిర్వహించి సారా అమ్మకాలపై వెతుకుతున్నారు. మూలాలను వెతకకుండా ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తున్నారు. దాడులు నిర్వహించే సమయంలో అదే శాఖలో ఉన్న కొందరు సమాచారం అందించి సారా తయారీదారులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సారా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి పక్కా వ్యూహంతో దాడులు చేస్తే అసలు నిందితులు దొరికే అవకాశం ఉంది అని డివిజన్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అధికారులు మముళ్లకు అలవాటు పడి మత్తులో మునిగిపోతారో లేక దాడులు నిర్వహించి గుడుంబాను అరికడతారో వేచి చూడాలి.

# మీడియాషన్ కేంద్రాల ఏర్పాటు శుభపరిణామం



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: ప్రజలకు సత్వర న్యాయం జరగాల్సిన సమయంలో మీడియాషన్ కేంద్రాల ఏర్పాటు శుభపరిణామం అని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు.ఇటీవల మెట్ పల్లి కోర్టు నుండి మీడియాషన్ శిక్షణ పూర్తిచేసుకున్న న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్,బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్,లను ఈ సందర్భంగా ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కక్షిదారుల మధ్య రాజీ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావడం అభినందనీయం అన్నారు. మధ్యవర్తిత్వ కేంద్రాలతో కక్షిదారులకు ఉపయోగం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమం లో న్యాయవాదులు మార్క వంశీకృష్ణ, ఉ డుత ప్రశాంత్ మహర్షి, మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిషన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిడి సత్యం రెడ్డి,ఫిషర్ మెన్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రుత్త నారాయణ, మాజీ పట్టణ అధ్యక్షులు కుత్బుద్దీన్,మాజీ ఎంపిటీసి సింగరపు అశోక్,ఫిషర్ మెన్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ కల్లెడ గంగాధర్,లు ఉన్నారు.

# శరన్నవరాత్రిమహొత్సవాల్లో భాగంగా దుర్గాదేవిని దర్శించుకున్న టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 27 మండలంలోని తన స్వంత గ్రామమైన మొగిలిపేట గ్రామానికి చెందిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు దుర్గాదేవి నవ రాత్రోత్సవాల్లో పాల్గొన్నారు హిందువులకు ప్రధానమైన పండగల్లో ఒకటైన విజయదశమి , దసరాగ పిలవబడే ఈ పర్వదినానికి ముందు తొమ్మిది రోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో దేవిని పూజిస్తారు దానిలో భాగంగా ఈ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి గా దర్శనమివ్వనున్న అమ్మవారిని దర్శించుకొని ప్రత్యే క పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలందరితో మాట్లాడారు ఏ అవసరమొచ్చిన తను అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి ప్రముఖులు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ముల చిన్నా రెడ్డి, టీ పీసీసీ ఫిష ర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి గంధం రాజేశం , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, కాంగ్రెస్ నాయకులు ఎనెడ్ల రాములు , మహబూబ్ ఖాన్ , గంధం రాజేందర్ ,మిట్టపెల్లి మహేష్, మాసుల చిన్నయ్య, వంగ శ్రీనివాస్,,దేవ రవి, కల్లెడ గంగాధర్ ,సల్మాన్ ఖాన్ సింగారపు అశోక్,ఇప్పపల్లి గణేష్ దుర్గా దేవి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు


# శరన్నవరాత్రిమహొత్సవాల్లో భాగంగా దుర్గాదేవిని దర్శించుకున్న టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు





మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 27 మండలంలోని తన స్వంత గ్రామమైన మొగిలిపేట గ్రామానికి చెందిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు దుర్గాదేవి నవ రాత్రోత్సవాల్లో పాల్గొన్నారు హిందువులకు ప్రధానమైన పండగల్లో ఒకటైన విజయదశమి , దసరాగ పిలవబడే ఈ పర్వదినానికి ముందు తొమ్మిది రోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో దేవిని పూజిస్తారు దానిలో భాగంగా ఈ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి గా దర్శనమివ్వనున్న అమ్మవారిని దర్శించుకొని ప్రత్యే క పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలందరితో మాట్లాడారు ఏ అవసరమొచ్చిన తను అండగా ఉ ంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి ప్రముఖులు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ముల చిన్నా రెడ్డి, టీ పీసీసీ ఫిష ర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి గంధం రాజేశం ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, కాంగ్రెస్ నాయకులు ఎనెడ్ల రాములు , మహబూబ్ ఖాన్ , గంధం రాజేందర్ ,మిట్టపెల్లి మహేష్, మాసుల చిన్నయ్య, వంగ శ్రీనివాస్,,దేవ రవి, కల్లెడ గంగాధర్ ,సల్మాన్ ఖాన్ సింగారపు అశోక్,ఇప్పపల్లి గణేష్ దుర్గా దేవికమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు


# ఘనంగా కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి..

సారంగాపూర్ : అమృత్ తెలంగాణ: మండల కేంద్రంతో పాటు ఆయాగ్రామలోని పద్మ శాలి సంఘ భవనాల్లో శనివారం అచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడరూ.. పద్మ శాలి ముద్దు బిడ్డ మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసి స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమ నేత నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు బాపూజీ, తొలి మలిదశ తెలంగాణ ఉ ద్యమ నేత తెలంగాణ రాష్ట్ర కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన మహా వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పద్మ శాలి సంఘం మండల అధ్యక్షులు సామల వీరయ్య,గ్రామ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, భీమలింగం, నవీన్, మురళీ, కిష్టయ్య, పలువురు పాల్గొన్నారు.

# ఆడెల్లి పోచమ్మ దేవస్థానం గంగ నీళ్ల జాతరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జాతర బందోబస్తునుద్దేశించి అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నిర్మల్ జిల్లా ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాలలో ఒకటైన ఆడెల్లి పోచమ్మ దేవస్థానంలో ప్రతీ ఏటా జరిగే గంగ నీళ్ళ జాతరకు ఈసారి కూడా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ఈ రోజు ప్రారంభమయ్యే అమ్మవారి ఆభరణాల శుద్ధి కార్యక్రమం, సారంగాపూర్ %-% దిలావార్పూర్ - ముజ్గి మీదుగా సాంగ్వి గ్రామ శివారులో గల పోచమ్మ గుడి వద్ద గోదావరి జలాలతో ఆభరణాలను పవిత్రం చేయడం ద్వారా ఆచరించబడనుంది. అనంతరం రేపు తెల్లవారుజామున ఆభరణాలు ఘనంగా, మంగళ వాయిద్యాల నడుమ అదేల్లి పోచమ్మ దేవస్థానానికి తరలించబడతాయి.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..

“భక్తులు, యాత్రికులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఆభరణాల శుద్ధి నుండి దేవస్థానం చేరే వరకు ప్రతి దశలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలి” అని ఆదేశాలు జారీ చేశారు. గోదావరి ఘాట్ వద్ద వరద నీరు ఎక్కువగా ఉంది కనుక పటిష్ట మైన బారికేడ్ల ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ బారికేడ్ల వద్దకు ఎక్కువగా భక్తులు రాకుండా చూసుకోవాలని కమిటీ వారికి సూచించారు.

ఎస్పీ సూచనల మేరకు..

జాతర ప్రాంగణం, ప్రధాన రహదారులు, గుడి పరిసర ప్రాంతాలలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు. సీసీ కెమెరాలు, పెట్రోలింగ్ వాహనాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి భద్రతను పర్యవేక్షిస్తారు.

ఆభరణాలు తరలించే మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ సౌకర్యం, అత్యవసర వైద్య సహాయం వంటి చర్యలు కూడా అమలు చేస్తున్నారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా మహిళా భక్తులు ఎక్కువ సంఖ్యలో సందర్శిస్తారు, కావున మహిళా భక్తుల కొరకు ప్రత్యేక మహిళ దళం అయిన శివంగి బృందాన్ని ప్రత్యేకంగా నియమించారు.

అదేవిధంగా, జాతరలో పాల్గొనే భక్తులకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక సూచనలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా భక్తులు ఈ జాతర మార్గంలో కానీ, ఆలయ ప్రాంగణంలో గానీ, పలు జాగ్రత్తలు పాటించాలి, రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించే అవకాశం ఉన్నందున భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలి. ఒకవేళ ఎవరైనా అనుమానాస్పదంగా ఉండి, భక్తులు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్,ఇన్స్పెక్టర్ లు మల్లేష్, రవీందర్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, సాయి కుమార్, సమ్మయ్య, ఎస్ఐ లు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొని భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు

# జన్నారంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

జన్నారం :అమృత్ తెలంగాణ: కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో శనివారం మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ సాధన ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర సమర యోధులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీ సీ ప్రముఖ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి తరం బీసీ కులాల వారు అడుగులు వేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నరసయ్య, బీసీఐఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ శ్రీరాముల కొండయ్య మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ మహేంద్ర సంఘం నాయకుడు కోడి జుట్టు రాజయ్య, ఒడ్డెర సంఘం జన్నారం మండల అధ్యక్షుడు కుంట మహేష్ , మున్నూరు కాపు సంఘం పొనకల్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం జన్నారం మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.




# ఘాటుగా వడ్డిస్తున్నా టూ లేట్ అమ్మడూ



ఉత్తరాది బ్యూటీ సిద్ధిక శర్మ పరిచయం అవసరం లేదు. నాని – కృష్ణవంశీ కాంబో తెరకెక్కించిన ‘పైసా’లో హాటీగా మురిపించింది ఈ బ్యూటీ. నాక్కూడా ప్రకాష్ అంటే ఇష్టం... హీ ఈజ్ స్వీట్ హార్ట్!! అంటూ వచ్చీ రాని తెలుగు మాట్లాడి తెగ కవ్వించిన ఈ బ్యూటీ పైసా ఫ్లాపవ్వడంతో ఐపు లేకుండా పోయింది. టాలీవుడ్ కలలన్నీ మొదటి ప్రయత్నమే ఆవిరైపోవడంతో ఇక ముంబై పలాయనం చిత్తగించింది. అయితే అప్పుడు మిస్సయిన సిద్ధిక సోషల్ మీడియాల్లో మాత్రం ఫ్యాన్స్ కి టచ్ లోనే ఉంది. నిరంతరం ఈ భామ బికినీ బీచ్ ఫోటోలతో టచ్ లోనే ఉంటుంది. అందాల్ని ఆరాంగా తెరనిండుగా పరిచేసేందుకు ఏమాత్రం అభ్యంతరం చెప్పని ఈ ఉత్తరాది భామ లేటెస్ట్ ఫోటో షూట్ యూత్ వాట్సాపుల్లో.. సోషల్ మాధ్యమాల్లో జోరుగా వైరలవుతోంది. తాజాగా సిద్ధిక టాప్ లెస్ ఫోటోలు దుమారం రేపుతున్నాయి. తాజా ఫోటోషూట్ వీక్షించాక.. యూత్ చెలరేగుతోంది. ఏట వాలుగా అందాల వలలు విసురుతోంది! అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉత్తరాది పరిశ్రమలో సిద్ధికకు సరైన ఆఫర్లు లేవు. దీంతో ఇటు దక్షిణాదిపైనే పూర్తిగా దృష్టి సారించింది. జాబీ మ్యూజిక్ ఆల్బమ్ లతో లైమ్ లైట్ లోకి వచ్చి మోడలింగ్ లో బిజీ అయ్యాక అందరు భామల్లానే ఈ బ్యూటీ కూడా టాలీవుడ్ పై గురి పెట్టింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com